




## పీహెచ్‌సీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. శుక్రవారం రాయికోడ్ మరియు సింగీతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు వివరాలను అటెండెన్స్ రిజిస్టర్ల ద్వారా పరిశీ లించారు.

## ఉపాధి కూలీలతో కలిసి భోజనం చేసిన సర్పంచ్

గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధి హామీ కూలీల పట్ల గౌరవం, ఆప్యాయతను చాటుతూ నేరడిగుంట గ్రామ సర్పంచ్ సాయి కిరణ్ ఆదర్శంగా నిలిచారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసి, వారితో కలిసి కూర్చుని భోజనం చేయడం విశేషంగా నిలిచింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల సందర్భంగా పనిస్థలాన్ని సందర్శించిన సర్పంచ్ సాయి కిరణ్ కూలీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## రెస్ట్ ఏరియాకు దారి లేదు.. రైతుల భూములు మాత్రం పోయాయి!



అభివృద్ధి పేరుతో నిర్మించిన సౌకర్యాలు ప్రజలకు ఉపయోగపడకపోతే వాటి ఉద్దేశమే ప్రశ్నార్థకమవుతుంది. సంగారెడ్డి జిల్లా కన్సాన్ పల్లి అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ధాన్యం బస్తాలతో వెళ్తున్న ఓ భారీ లారీ ఇరుక్కుపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గుమ్మడిదల ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి జోగిపేట సమీపంలోని డాకూర్‌లో ఉన్న కన్యకా పరమేశ్వరి రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలిస్తున్న లారీ, కన్సాన్ పల్లి అండర్‌పాస్ గుండా యూటర్న్ తీసుకునే ప్రయత్నంలో బ్రిడ్జి పైకప్పుకు లోడు ఆనుకుని నిలిచిపోయింది. బ్రిడ్జి ఎత్తు తక్కువగా ఉండటంతో లారీ ముందుకు కదలలేకపోయింది.





# ఉపాధి కూలీలతో కలిసి భోజనం చేసిన సర్పంచ్

**పనుల్లో పాల్గొంటున్న కార్మికులకు భోజన విందు ఏర్పాటు**







**అందోల్, జూన్ 5 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధి హామీ కూలీల పట్ల గౌరవం, ఆప్యాయతను చాటుతూ నేరడిగుంట గ్రామ సర్పంచ్ సాయి కిరణ్ ఆదర్శంగా నిలిచారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసి, వారితో కలిసి కూర్చుని భోజనం చేయడం విశేషంగా నిలిచింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల సందర్భంగా పనిస్థలాన్ని సందర్శించిన సర్పంచ్ సాయి కిరణ్ కూలీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా గ్రామాభివృద్ధి కోసం కష్టపడుతున్న కూలీల సేవలను అభినందించారు. అనంతరం వారికి భోజనం వడ్డించి, అందరితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి కిరణ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి వెనుక ఉపాధి హామీ కూలీల శ్రమ ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు విజయవంతంగా ముందుకు సాగడంలో కూలీల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. వారి కష్టానికి గుర్తింపుగా ఈ 'భోజన విందు' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కూలీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోదండ ఈశ్వర్, వార్డు సభ్యులు పాల్గొని కూలీలకు స్వయంగా భోజనం వడ్డించారు. సర్పంచ్ తమతో కలిసి భోజనం చేయడంపై కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ కష్టాన్ని గుర్తించి ఆత్మీయత చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ సాయి కిరణ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్



**జహీరాబాద్, జూన్ 05(ప్రజా జ్యోతి న్యూస్)** అసెంబ్లీ నియోజకవర్గానికి అస్మాను తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా నియమించారు. అస్మా క్షేత్రస్థాయి ప్రజలతో బలమైన సంబంధాలున్న చురుకైన కాంగ్రెస్ కార్యకర్తగా పేరు పొందారు. ఆమె నిబద్ధత, కార్య నిర్వహణ నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని, జహీరాబాద్ అసెంబ్లీలో క్రైస్తవ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేసే బాధ్యతను ఛైర్మన్ దీపక్ జాన్ ఆమెకు అప్పగించారు. కోఆర్డినేటర్‌గా, అస్మా క్రైస్తవ మైనారిటీని బలోపేతం చేయడానికి, ప్రతి చర్చి నిర్మాణాల పురోగతి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి క్రైస్తవ కార్పొరేషన్ పథకాల పై అవగాహన కల్పించడం, రుణ దరఖాస్తుల పై క్రైస్తవ సమాజ సభ్యులకు మార్గనిర్దేశం చేయడం, అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సకాలంలో సహాయం అందేలా చూడటంపై దృష్టి సారించాలని అన్నారు. నాపై నమ్మకంతో, ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి కి, మైనారిటీ వ్యవహారాల మంత్రి కి, క్రైస్తవ మైనారిటీ ఛైర్మన్ కి, స్థానిక నాయకులందరికీ నా కృతజ్ఞతలు అని అన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**పర్యావరణ సంరక్షణనే భావితరాలకు రక్షణ**



**హత్నూర 6 జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని నస్తిప్రియ గ్రామంలో శుక్రవారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ మాట్లాడుతూ మానవులు చేసే తప్పిదాల వల్లనే ప్రకృతి నాశనం అవుతుంది. మనం పర్యావరణ సంరక్షణ చేస్తేనే భావితరాలకు మనుగడ ఉంటుందన్నారు. ఈసారి ఎల్‌నినో ప్రభావం తో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటలను మరియు స్వల్పకాలిక రకాలు మాత్రమే విత్తుకోవాలన్నారు. గ్రామ పాలన అధికారి వినోద్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి రెండు చోట్ల ఓట్లు ఉంటే మీకు నచ్చిన చోట ఒకే ఓటు ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యదర్శి యాదయ్య మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తదుపరి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదయ్య,ఎఈఒ మహేందర్,జిపిఒ వినోద్,వార్డు సభ్యులు మౌనిక,గ్రామ ప్రజలు యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధిపై కీలక చర్చలు

**అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో సాధారణ సర్వసభ్య సమావేశం**



**అందోల్, జూన్ 5 (ప్రజాజ్యోతి):** అందోల్-జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఏఈ శ్రీకాంత్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో పట్టణ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. వివిధ వార్డుల నుంచి వచ్చిన సమస్యలను కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పలు అభివృద్ధి ప్రతిపాదనలకు ఆమోదం లభించగా ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సమావేశం నిర్ణయించింది.

## మాజీ కమిషనర్‌కు ఘన వీడ్కోలు

**-- నూతన కమిషనర్‌కు ఆత్మీయ స్వాగతం**



**అందోల్, జూన్ 5 (ప్రజాజ్యోతి):** అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో బదిలీపై వెళ్తున్న మాజీ మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ తిరుపతికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు మాట్లాడుతూ.. కమిషనర్ రవీందర్ తన పదవీకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. బదిలీపై వెళ్తున్న రవీందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన కమిషనర్ తిరుపతికి స్వాగతం పలుకుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేసి మున్సిపాలిటీని మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ కమిషనర్ రవీందర్‌ను శాలువాతో సత్కరించి, నూతన కమిషనర్ తిరుపతికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# పీహెచ్‌సీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి









**రాయికోడ్ జూన్ 5 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. శుక్రవారం రాయికోడ్ మరియు సింగీతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు వివరాలను అటెండెన్స్ రిజిస్టర్ల ద్వారా పరిశీలించారు. సిబ్బంది విధులకు సమ యానికి హాజ రవు తున్నారా లేదా అనే అంశంపై ఆరా తీసి, పలువురు సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి విధుల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. రోగుల నమోదు విధానం, ఔట్ పేషెంట్ సేవలు, మందుల పంపిణీ, పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆమె, ఆ లక్ష్య సాధనలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ నవనీత్‌తో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొందరపడి పంటలు వేయొద్దు..

రైతులకు వ్యవసాయ అధికారి నూతన్ కుమార్. సూచన



**కల్హేర్ 5.జూన్.ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో ని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండల రైతులకు మన గ్రామ రైతులకు ఏమనగా చిన్న పాటి వర్షాలకే రైతులు తొందరపడి పంటలు వేయవద్దని నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ అధికారి నూతన్ కుమార్ సూచించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాతే విత్తనాలు వేయాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.. మొదటి వర్షాలకు వేసుకొని పంటలను విత్తనం వేసుకొని పంటలు ఎండబెట్టుకోవడం మంచిది కాదని రైతులకు చూపించారు.

## కృష్ణాపూర్ గ్రామ పంచాయితీలో 'బడిబాట' సర్పంచ్ శశికళ



**కల్హేర్ 5.జూన్. ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శశికళ తుకారాం అందరికీ ఆదర్శంగా నిలుస్తూ తన చిన్నారిని స్థానిక ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చేర్పించారు. ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా విద్యావ్యవస్థపై ఇతరుల్లో నమ్మకం, గౌరవం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## పరిశుభ్రతే ప్రగతికి పునాది

-గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం : డీఎల్‌పీఓ అనితా రాథోడ్



**అందోల్, జూన్ 5 (ప్రజాజ్యోతి):** పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని సంగారెడ్డి జిల్లా డీఎల్‌పీఓ అనితా రాథోడ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజారోగ్యం పరస్పర సంబంధం కలిగిన అంశాలని పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా పరిశుభ్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. పరిశుభ్రత అనేది కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి గ్రామస్థుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఆదర్శ గ్రామాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, నర్సరీలను సందర్శించి పరిశీలించారు. వాటి నిర్వహణపై కార్యదర్శి, సర్పంచ్‌లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సువర్ణ, సర్పంచ్ జైపాల్ నాయక్, ఉపసర్పంచ్ రజిని గోపాల్, పంచాయతీ కార్యదర్శి అలేఖ్య, ఉపాధ్యాయుడు సందీప్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అటెండెన్స్ తిప్పలు, మొఖానికి రికార్డు చేసిన ఆప్..



**కల్హేర్ 5.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం మార్డి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం కూలీలకు ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు నమోదు చేస్తుండగా ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. కూలి పనులకు వచ్చిన దాదే నారాయణ అనే వ్యక్తి ముఖం యాప్లో సరిగ్గా గుర్తించకపోవడంతో, అతను ముఖానికి పౌడర్ రాసుకొని వచ్చాడు. అనూహ్యంగా ఆ తర్వాత అతని హాజరు నమోదు కావడంతో, అక్కడున్న వారంతా కాసేపు సరదాగా నవ్వుకున్నా

## ఖేడ్ ఇంచార్జ్ తహసీల్దార్ రాజు పాటిల్‌కు సన్మానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 5:** నారాయణఖేడ్ మండల ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజు పాటిల్‌ను కమ్యూనిస్టు నాయకుడు చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సర్పంచ్ రవికుమార్, హనుమంతురావుపేట్ సర్పంచ్ అంబటి రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..తహసీల్దార్ రాజు పాటిల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ఆదాయ, కుల, స్థానిక నివాస ధ్రువ పత్రాలు ఆలస్యం లేకుం డా అందించే విధంగా చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు లక్ష్మణ్, రాఘవులు, రవి, పైడిపల్లి డీలర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి**



**జహీరాబాద్, జూన్ 05(ప్రజా జ్యోతి న్యూస్)** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంను పునస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులతో కలిసి మొక్కలను నాటారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం వలన స్వచ్ఛమైన గాలితో పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించడం సాధ్యమవు తుందని అన్నారు. ప్రతిఒక్కరు విధిగా మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యత లో మనవంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సోమశేఖర్ కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణదినోత్సవం

**ప్రకృతి మనకు ఇచ్చిన అతి గొప్ప వరం మన అందరి బాధ్యత**

**పర్యావరణ దినోత్సవ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అయిన హస్పి పూర్ణిమ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ కౌలాస్**



**జహీరాబాద్, జూన్ 05(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో వేమారెడ్డి కాలనీలో ఆత్మ నిర్భర్ మహిళా యోజన జహీరాబాద్ పట్టణ నిర్వాహకులు విశ్వ మాంగళ్య మహాసభ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అయిన హస్పి పూర్ణిమ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ కౌలాస్ ఆత్మ నిర్భర్ మహిళలందరి సమక్షంలో శుక్రవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈరోజు గౌరవనీయులైన నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మన దేశంలోని ప్రతి మనిషి చెట్లు నాటాలని హస్పి పూర్ణిమ మాట్లాడుతూ వివరించడం జరిగింది. పర్యావరణ బాధ్యత మనందరి బాధ్యతగా మరి వేరే ఏ కారణాలచే బాధ్యతైతేంగా పర్యావరణాన్ని కాపాడుతూ జీవిస్తున్న ప్రతి పర్యావరణ కాలుష్యం చేస్తున్నారు. దాని ఫలితమే పెరిగిన ఉష్ణోగ్రతలు అకాల వర్షాలు వరదలు కలుషితమైన నెల నీరు గాలి వల్ల మానవాళి మనగడకి తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తుందని కొని ఆడారు.

# వర్షాలకు ముందే ఎన్‌హెచ్-65 భద్రతపై కలెక్టర్ సమీక్ష





**సంగారెడ్డి--పటాన్‌చెరు రహదారి ఎ క్షేత్రస్థాయి పరిశీలన..**

**అధికారులకు కీలక ఆదేశాలు**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారి--65పై సంగారెడ్డి నుంచి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి శుక్రవారం ఆయన రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పురోగతి, వాటర్‌లాగింగ్ పాయింట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల తరలింపు, నీటి పైప్‌లైన్ల షిఫ్టింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్‌స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయాలని, రోడ్డు పక్కనున్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని సూచించారు. అవసరమైన చోట్ల నీటి పైప్‌లైన్లను వెంటనే తరలించి, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించిన కలెక్టర్, యుటిలిటీల షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రహదారి విస్తరణకు ప్రభావితమవుతున్న భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పెద్దాపూర్ పట్నం దాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలానికి ముందే వెంట్లను శుభ్రపరచి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఆర్డబ్ల్యూఎస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆవరణలో హరితహారం

**మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం**

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ ప్రియాంక రాజేందర్**



**జహీరాబాద్, జూన్ 05(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని గురుజువాడ, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గురుజువాడ గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ పిలుపునిచ్చారు. సంగ గురుజు వాడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియాంక రాజేందర్ మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో చెట్ల పెంపకం అత్యవసరమైందన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని తెలిపారు. ప్రతి ఇంటి ముందూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని పెంచే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పచ్చని గ్రామం నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అభిప్రాయ పడ్డారు. ఒక్క మొక్క నేటి అవసరం... పచ్చని భవిష్యత్తుకు అదే భరోసా" అనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హరిత గ్రామ నిర్మాణం దిశగా గురుజువాడ మరో ముందడుగు వేసిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నఫీజ్ బన్, వార్డు సభ్యులు మ్యాతరి నర్సింలు, డి. కమలమ్మ, రాజారావు, అంగన్‌వాడీ టీచర్లు బుజమ్మ, రసమ్మ, వీవో లీడర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం'

**మొక్కలు నాటిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర**

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు**






**ప్రజా జ్యోతి ప్రతినిది సంగారెడ్డి, జూన్ 5:జాతీయ,** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల (హైదరాబాద్) ఆదేశాల మేరకు.. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా న్యాయస్థాన సముదాయంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర మొక్కలు నాటి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని, పర్యావరణానికి మేలు చేసే పనులను ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు.?"పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, హరిత లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలం. తద్వారా మన భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలుగుతాం."న్యాయమూర్తి .ఈ కార్యక్రమంలో భాగంగా కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల ఔషధ, నీడనిచ్చే మొక్కలను నాటారు.కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.

1. జి. భవాని చంద్ర , జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సంగారెడ్డి
2. కే జయంతి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి
3. డి మాధవి కృష్ణ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి
4. ఎం సతీష్ కుమార్ నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి
5. ఆర్ శ్రీలేఖ పోక్సో కోర్టు న్యాయమూర్తి సంగారెడ్డి
6. బి. సౌజన్య , కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి
7. డివిఆర్ తేజో కార్తీక్ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి
8. బి దీప్తి అదనపు సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి
9. సాల్మ ఫాతిమా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి
10. కే ధనలక్ష్మి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి
11. టీ దుర్గా రాణి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం మొబైల్ కోర్టు సంగారెడ్డి
12. అమీషి జాజియాన్ మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం ఎక్సైజ్ కోర్టు సంగారెడి
13. డి అశోక్ బార్ అసోసియేషన్ సెక్రటరీ సంగారెడ్డి

అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణపై అవగాహన






**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 5:** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి ఆధ్వర్యంలో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమంపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల ద్వారా విద్యార్థినులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాధికారులు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, డీపీఎం, ఏపీఎంలు, టీఎంసీ మెప్మా ప్రతినిధులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యత, అమలు విధానం, లక్ష్య బాలికలకు టీకా అందించే చర్యలపై చర్చించారు.

## కోడి గంగారాం -కల్వేర్ గ్రామ సర్పంచ్ ప్రకృతి పర్యావరణ రక్షణ గురించి చేసిన పిలుపు:

**అందరి బాధ్యత!**



**కల్వ ర్. 5.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన ప్రకృతి పర్యావరణ అంశం దానికి పంచాయతీ కార్యాలయంలో అందరికీ క్షమక్షంలో వరుడు సభ్యులు ప్రభుత్వ అధికారులు పంచాయతీ సెక్రెటరీ నేను పర్యవర పరిరక్షణ చేస్తానని శపథం చేయడం జరిగింది. సర్పంచ్ కోడి గంగారం మాట్లాడుతూ.మొక్కలు నాటడం – భవిష్యత్తు తరాలకు శుద్ధమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అడవుల సంరక్షణ – అడవులను కాపాడుకోవడం మన కర్తవ్యం జలవనరుల సంరక్షణ – నీటిని పొదుపుగా వాడాలి కాలుష్య నియంత్రణ – ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి చెత్త విభజన – తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా వేయడం అలవాటు చేసుకోవాలి "ప్రకృతి అంటే ఏ ఒక్కరి సొత్తూ కాదు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉంది" సర్పంచ్ కోడి గంగారాం భవిష్యత్ తరాలకు పచ్చని, పరిశుభ్రమైన భూమిని అందించడానికి అందరినీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నవ యువకుడు ఉప సర్పంచ్. పి మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవుని యొక్క గొప్ప బాధ్యత చెట్లను నాటడం వాటిని రక్షించడం భావితరాలకు మంచి బాట వేయడానికి మంచి తరుణం అని తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక వార్డు సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజలు పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల మనుగడకు హరిత రక్షణ!

**అర్బన్ పార్కులో వైభవంగా వన మహోత్సవం**

**మొక్కలు నాటిన ఆర్డీఓ, కమిషనర్, తహసీల్దార్**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక కర్తవ్యమని, భావితరాలకు పచ్చని ప్రకృతిని పదిలపర్చడమే నిజమైన సంపదని అధికారులు పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా.. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్కులో అధికారులు సంయుక్త సమక్షంలో వన మహోత్సవం నిర్వహించారు. అటవీ క్షేత్రాధికారి దివ్య నేతృత్వంలో జరిగిన ఈ హరిత యజ్ఞానికి ఆర్డీఓ రామకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, అది వృక్షంగా మారే వరకు బాధ్యతగా సంరక్షించాలని అధికారులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సిద్ధిరాం సింగ్, సెక్షన్ అధికారులు సాయిరాం, రాజమణి, శ్రీధర్, బీట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి






– పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 5:** పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృక్షారోపణను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ.. ప్రజలు ఎకో పార్కును సద్వినియోగం చేసుకుంటూ పచ్చదనాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అటవీ సంపద పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వృక్షారోపణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన స్టాల్ ఆకట్టుకుంది. ఇందులో కాగితంతో తయారైన ఉత్పత్తులు, పునర్వినియోగ పదార్థాలు, స్టీల్ వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్సులు, పేపర్, క్లాత్, జనపనార (జూట్) సంచులు, చెక్కతో తయారైన స్పూన్లు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రదర్శించారు. రోజువారీ జీవితంలో వీటి వినియోగం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, ప్రజలతో కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం కోసం కృషి చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని వరుణ్ బేవరేజెస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎద్దుమైలారం ఓడీఎఫ్ స్థలం, పాశమైలారం జేకే ఫెన్నర్ సంస్థలలో నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమాల్లో కూడా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే స్థిరమైన జీవన విధానాలను అలవరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ విద్యార్థులకు వరంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల







ఉచిత సౌకర్యాలతో ఉన్నత విద్యకు స్వాగతం

డిజిటల్ విద్యతో విజయానికి బాటలు వేస్తున్న ప్రభుత్వ కళాశాల

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 05:** వెల్దుర్తి శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ మరియు సీఈసీ గ్రూపులలో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా కళాశాల అధ్యాపక బృందం వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాల ప్రత్యేకతలను వివరిస్తూ చైతన్యం కల్పిస్తోంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, ఉదయం టిఫిన్ -- సాయంత్రం స్నాక్స్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కళాశాల యాజమాన్యం విద్యార్థులకు పిలుపునిచ్చింది. అదేవిధంగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూన్ 1వ తేదీ నుంచే తరగతులు ప్రారంభమైనందున ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కళాశాలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్, అధ్యాపక బృందం మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## బడి గంట మోగక ముందే.. బ్యాగుల సందడి!

నర్సాపూర్ మార్కెట్‌లో విద్యా సామాగ్రి కొనుగోళ్లు

రక రకాల మోడళ్లు.. ఒక్కో బ్యాగు 400 పైమాటే..!



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానుండడంతో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో విద్యా సామాగ్రి కొనుగోళ్ల సందడి ఊపందుకుంది. కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మార్కెట్లకు క్యూ కడుతున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, కూరగాయల సంత, రద్దీ ప్రాంతాల్లో తాత్కాలిక బ్యాగుల దుకాణాలు వెలిశాయి. చిన్నారులను ఆకట్టుకునే కార్టూన్ బొమ్మల బ్యాగుల నుంచి కళాశాల విద్యార్థుల వరకు రక రకాల మోడళ్లు మార్కెట్లోకి వచ్చాయి. నాణ్యతను బట్టి ఒక్కో బ్యాగు ధర 400ల నుంచి 450 వరకు పలుకుతోందని వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఒకవైపు పుస్తకాలు, ఫీజుల భారం వెంటాడుతున్నా.. తమ పిల్లల ముఖంలో సంతోషం కోసం తల్లిదండ్రులు బడ్జెట్‌ను సర్దుబాటు చేసుకుంటూ కొనుగోళ్లు చేస్తుండడం మార్కెట్‌లో కనిపిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఈ సందడి మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

## వనరుల సంరక్షణతోనే అవనికి ఆయుష్షు!

బీవీఆర్ఐటీలో పర్యావరణ దినోత్సవం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** వాతావరణ మార్పుల ముప్పు నుంచి భూగోళాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను సంరక్షించాలని బిట్స్ పిలానీ ప్రొఫెసర్ డా. అభ్రదీప్ మజుందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాల సివిల్ విభాగం ఆధ్వర్యంలో 'సేవ్ క్లైమేట్-సేవ్ ఎర్త్' అంశంపై సదస్సు నిర్వహించారు. భవిష్యత్ తరాల మనుగడకు సుస్థిరమైన వాతావరణమే నిజమైన ఆస్తి అని, కాలుష్య నివారణలో యువతరం భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని 'విష్ణు పెరిమీటర్ ట్రైల్' నడక మార్గాన్ని ఆయన పరిశీలించి, కళాశాల హరిత చొరవను కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా. కె.లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబె, సివిల్ విభాగాధిపతి డా. ఎస్.కృష్ణారావు పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...
**– సర్పంచ్ మన్నే కళ్యాణ్**



**మనోహరాబాద్, జూన్ 05 ( ప్రజా జ్యోతి )** గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానాని సర్పంచ్ మన్నె కళ్యాణ్ అన్నారు. శు క్రవారం, కోనాయిపల్లి ( పి టి) గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు గ్రామ సభలో మొక్కలు పెంచాలి ప్రతి ఇంటి చుట్టూ ప్రక్కల శుభ్రంగా ఉంచుకోవాలని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని ప్రకృతిని సంరక్షించుకుంటే గ్రామం బాగుంటుంది ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గ్రామ సర్పంచ్ సర్పంచ్ మన్నే కళ్యాణ్ తెలిపారు. గ్రామ సభలో నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇప్పటికే గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ గౌడ్, మహేష్, సురేష్, లావణ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సీడ్స్ కంపెనీ వారిపై చర్యలు తీసుకోవాలి...
**– మనోహరాబాద్ గ్రామస్థులు**



**మనోహరాబాద్, జూన్ 05 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని సూపర్ సీడ్స్ అనే ప్రైవేట్ కంపెనీపై మనోహరాబాద్ గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి రూపా గౌడ్, కు శుక్రవారం, ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనోహరాబాద్ మండల కేంద్రంలోని సూపర్ సీడ్స్ అనే ప్రైవేట్ కంపెనీలో నూతనంగా నిర్మించిన షెడ్ కి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అదే విధంగా టాక్స్ కూడా కట్టడం కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఊరుకోవడం వెనుక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని వారి తెలిపారు. గ్రామ పంచాయతీ ఆదాయనికి నష్టం కలిగిస్తున్నా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నరూ. టాక్స్ విషయంలో గ్రామ యువకులు తెలిపే వరకు గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. గ్రామంలోని సమస్యలు చెప్పడం వరకైతే సరే కానీ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి వేసే టాక్స్ కూడా గ్రామ ప్రజలే చెప్పాలా అని ప్రశ్నించారు.

# రెస్ట్ ఏరియాకు దారి లేదు.. రైతుల భూములు మాత్రం పోయాయి!









**– కన్సాన్ పల్లి అండర్‌పాస్ వద్ద ధాన్యం లారీ ఇరుక్కుపోవడంతో వెలుగులోకి వచ్చిన హైవే లోపాలు**

**అందోల్, జూన్ 5 (ప్రజా జ్యోతి):** అభివృద్ధి పేరుతో నిర్మించిన సౌకర్యాలు ప్రజలకు ఉపయోగపడకపోతే వాటి ఉద్దేశమే ప్రశ్నార్థకమవుతుంది. సంగారెడ్డి జిల్లా కన్సాన్ పల్లి అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ధాన్యం బస్తాలతో వెళ్తున్న ఓ భారీ లారీ ఇరుక్కుపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గుమ్మడిదల ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి జోగిపేట సమీపంలోని డాకూర్‌లో ఉన్న కన్యకా పరమేశ్వరి రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలిస్తున్న లారీ, కన్సాన్ పల్లి అండర్‌పాస్ గుండా యూటర్న్ తీసుకునే ప్రయత్నంలో బ్రిడ్జి పైకప్పుకు లోడు ఆనుకుని నిలిచిపోయింది. బ్రిడ్జి ఎత్తు తక్కువగా ఉండటంతో లారీ ముందుకు కదలలేకపోయింది. డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం, గుమ్మడిదల కొనుగోలు కేంద్రం నుండి ఎంఎన్ ఆర్, 161 జాతీయ రహదారిపై చౌటకూర్ మీదుగా వస్తుండగా డాకూర్ బ్రిడ్జి వద్ద హైవే దిగే అవకాశం లేకపోవడంతో సుమారు 8 కి.మీ ముందుకు వెళ్లి నేరడిగుంట––రాంసాన్ పల్లి ప్రాంతంలో హైవే దిగి కన్సాన్ పల్లి అండర్‌పాస్ ద్వారా యూటర్న్ తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే లారీ ఇరుక్కుపోయింది. ఈ ఘటనతో అండర్‌పాస్ సమీపంలో నిర్మించిన భారీ రెస్ట్ ఏరియా ఉపయోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బ్రిడ్జికి కేవలం 100 మీటర్ల దూరంలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ ఏరియా నిర్మించినప్పటికీ, అక్కడికి చేరాలంటే ఇదే అండర్‌పాస్ గుండా వెళ్లాల్సి వస్తోంది. ధాన్యంతో వెళ్తున్న లారీనే బ్రిడ్జి దాటలేకపోతే, ఇతర భారీ వాహనాలు ఎలా చేరుకుంటాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ఎన్‌హెచ్–161లో వెలుగుచూస్తున్న లోపాలు**

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన కంది––



రాంసానిపల్లి నాలుగు లేన్ల జాతీయ రహదారి–161లో పలు లోపాలు వెలుగుచూస్తున్నాయి. వాహనదారుల కోసం నిర్మించిన రెస్ట్ ఏరియా ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడం, అవసరమైన చోట హైవే ఎంట్రీ, ఎగ్జిట్ సదుపాయాలు లేకపోవడం, భారీ వాహనాలకు అనువైన అండర్‌పాస్‌లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. తాజాగా కన్సాన్ పల్లి అండర్‌పాస్ వద్ద ధాన్యం లారీ ఇరుక్కుపోవడంతో ఈ సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. రెస్ట్ ఏరియా నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "అన్నం పెట్టే వ్యవసాయ భూములు ఇచ్చాం. కానీ నిర్మించిన రెస్ట్ ఏరియా ఉపయోగంలోకి రాకపోవడం బాధాకరం" అని వారు అంటున్నారు. ఒక లారీ ఇరుక్కుపోయిన ఘటనతోనే ప్రణాళిక లోపాలు, అందుబాటు సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రెస్ట్ ఏరియాను వీలైనంత త్వరగా ఉపయోగంలోకి తీసుకురావాలని, భారీ వాహనాలు సులభంగా రెస్ట్ ఏరియాకు చేరేలా ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# చాకచక్యమైన దర్యాప్తుతో దోపిడీ కేసు ఛేదించిన తూప్రాన్ పోలీసులు

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 05:**



తూప్రాన్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, వేగవంతమైన దర్యాప్తుతో ఇటీవల జరిగిన దోపిడీ కేసును విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

తేదీ 05-06-2026న తూప్రాన్ పోలీసులు సీఐ వెంకటరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నర్సాపూర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 30-05-2026న వెల్దుర్తి మండల పరిసర ప్రాంతంలో ఓ వృద్ధ మహిళను ఆటోలో ఎక్కించుకుని నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి దోపిడీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు.

ఘటన వివరాలు

వెల్దుర్తి మండలం రామాయిపల్లి బస్వాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు రాపర్తి రాజమ్మను ఆటోలో తీసుకెళ్లిన నిందితులు, గ్రామ శివారులోని నిర్జన ప్రదేశంలో కత్తితో బెదిరించి ఆమె చెవులకు ఉన్న బంగారు కమ్మలను బలవంతంగా అపహరించారు.

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో... నిందితులు త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దోపిడీ చేసిన బంగారు కమ్మలను సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొత్తూరు గ్రామంలోని కృష్ణ జువెలరీ షాప్‌లో విక్రయించి వచ్చిన నగదును పంచుకున్నట్లు అంగీకరించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు నేరానికి ఉపయోగించిన ఆటో (6+ 35 ౦ 0627),దోపిడీకి గురైన బంగారు చెవి కమ్మలు పోలీసులు ఆటోనో నిందితుడు మద్దూరి శ్రీకాంత్ వద్ద నుండి, బంగారు కమ్మలను కొత్తూరులోని జువెలరీ షాప్ నుండి స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు:–**

మద్దూరి శ్రీకాంత్ సునీత లక్ష్మారెడ్డి కాలనీ, నర్సాపూర్ గ్రామం ఒ మండలం, మెదక్ జిల్లా. ఎండి శైలాని సునీత లక్ష్మారెడ్డి కాలనీ, నర్సాపూర్. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన తూప్రాన్ సీఐ ఆశయం వెంకట్రాజ్ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ జ్యోతితో పాటు సిబ్బంది పి. గోవర్ధన్ రావు, కృష్ణ, సురేష్, మహేష్లను తూప్రాన్ డీఎస్పీ అభినందించారు.

# మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం










ప్రతి ఒక్కరూ మొక్కను నాటినీ అమ్మను గౌరవించాలి

మెదక్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల గొప్పతనాన్ని పర్యాటకులకు ప్రాచుర్యం కల్పించాలి

మెదక్ ఫారెస్ట్ ను టూరిస్ట్ హబ్ గా రూపొందించాలి

జిల్లావ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ తయారీకి పటిష్ట ప్రణాళిక

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్

200 చెట్లతో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ప్రారంభోత్సవం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి)05 జూన్ :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయం పేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమా నికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్). హైదరాబాదు నుండి రత్నాకర్, డి ఎఫ్ ఓ జోజి, డిఆర్ డిఓ పి డి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వేణు, సంబంధిత ఎఫ్ ఆర్ ఓ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, యాదగిరి, శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, పర్యావ రణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.అనంతరం అటవీ శాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రకారం జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవం తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏక్ పెడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడి ని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం. అన్నారు. ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని, ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో అనుసంధానించి, మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతుంది అన్నారు.మొక్కలు నాటుతున్నప్పుడు, మీ అమ్మ ప్రేమను, త్యాగాలను గౌరవించడా నికి ఒక్క క్షణం కేటాయిం చాలని హితవు పలికారు. మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు.
అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 24% అటవీ సంపద ఉందని ,జిల్లాలో నర్సాపూర్, వడియారం, పరికిబండ, మనోరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను హైలెట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ కు పిల్లలకు ప్రత్యేక టూర్ అరేంజ్ చేసి వారందరికీ జిల్లాలో అటవీ సంపద ఫారెస్ట్ పార్కులు మొక్కల వల్ల భావితరాలకు ఉపయోగం సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో అటవీ సంపదను పరిరక్షించడంలో అటవీశాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అడవులను సంరక్షించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారని వివరించారు.
జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ.. జిల్లాలో వరల్డ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు విశాఖపట్నంలో సునామీ ఏర్పడినప్పుడు చెట్లు ఉన్న ప్రాంతాలలో దాని యొక్క తాకిడి చాలా తక్కువ మొత్తంలో ఉన్నది అంటే చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ తెలంగాణలో చిచ్చు పెట్టకు

భారతదేశంలో ఎక్కడైనా పోటీ చేసుకో

తెలంగాణ త్యాగాల గడ్డ రక్తం చిందించిన నేల ఖబర్దార్ బిడ్డ

తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి లేకుంటే తెలంగాణలో అడ్డుకుంటాం

తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గం ఇన్చార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్



**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 05:** తెలంగాణ త్యాగాల గడ్డ అని ఉద్యమాల కోసం రక్తం చిందించిన నేల అనేక పోరాటాలతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుని అమరులైన అసలైన ఉద్యమకారుల గడ్డకబర్దార్ బిడ్డ పవన్ కళ్యాణ్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణలో పవన్ కళ్యాణ్ అడ్డుకుంటామని తెలంగాణ రక్షణ సేన మెదక్ నియోజకవర్గం ఇన్చార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్ హెచ్చరించారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలంగాణలో రెండు రాష్ట్రాల చిచ్చు పెట్టి తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా ఎవరైనా ఎక్కడైనా పోటీ చేసుకోవచ్చని దాని మేము అడ్డుకోబమని తెలంగాణ ప్రజల మీద నువ్వు చేసిన వ్యాఖ్యలకు కచ్చితంగా అడ్డుకుంటామని తెలంగాణ రక్షణ సేన హెచ్చరించే తెలంగాణ మహిళల మీద పవన్ కళ్యాణ్ కార్యకర్తలు పిచ్చి పిచ్చి బూతులతో మెసేజ్లు పెట్టడం పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి హోదాలో ఆంధ్ర రాష్ట్రానికి అభివృద్ధి చేయడానికి లేదా కార్యకర్తలు విమర్శించడానికి అని ఆయన దుయ్యబట్టారు భారతదేశంలో 29 రాష్ట్రాలకు తెలంగాణలో ఆర్థికంగా ఉద్యోగ పరంగా బతుకు తెరువు కోసం తెలంగాణ రాష్ట్రం అన్నం పెడుతుందని తెలంగాణ త్యాగాల గడ్డ అని ఉద్యమాలతో రక్తం చిందించిన తెలంగాణ వీరులు ఉన్నారని ఇవన్నీ మరచి పవన్ కళ్యాణ్ పిచ్చికూతలు కోస్తున్నారని తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో కచ్చితంగా అడ్డుకుంటామని తెలంగాణ రాష్ట్ర సేన తరపున వీరపారి రమేష్ గౌడ్ హెచ్చరించారు.జ

## మా గ్రామాన్ని ప్రకృతి వనంగా తీర్చిదిద్దుతాం...

\- సర్పంచ్ భాగ్యలక్ష్మి యాదగిరి యాదవ్



**మనోహరాబాద్, జూన్ 05( ప్రజా జ్యోతి )** మా గ్రామాన్ని ప్రకృతి వనంగా తీర్చి చూద్దాం తడి పొడి చెత్త వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దామని శుక్రవారం రంగయ్యపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి యాదగిరి యాదవ్, అన్నారు. అనంతరం చెరువు కట్ట పక్కన చెట్లు నాటి పచ్చదనం పరిశుభ్రత అనే విధంగా గ్రామం కూడా శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామసభలో ప్రతిజ్ఞత తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ భాను యాదవ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ జోన్‌లో నర్సాపూర్ విలీనానికి తీర్మానం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** స్థానిక యువత ఉద్యోగ అవకాశాల కోసం నర్సాపూర్‌ను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం చైర్‌పర్సన్ లక్ష్మి అధ్యక్షతన, కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం జరిగింది. వర్షాకాలం దృష్ట్యా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు వేయాలని, ఇందిరమ్మ ఇళ్ల వేగవంతానికి వార్డు సభలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం మున్సిపల్ ఆవరణలో పాలకవర్గం మొక్కలు నాటింది. వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇసుగారి అరుణ్ నియామకం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ కమిటీకి కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ఇసుగారి అరుణ్ ఎంపికయ్యారు. తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా వడ్ల శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ గా శ్రీధర్,నవీన్ కుమార్. సెక్రటరీగా రమేష్ నియమితులయ్యారు

## జీతాల్లేవు.. బతుకు భారమైంది

**భగీరథ కార్మికుల బకాయిలు చెల్లించాలి: సీఐటీయూ**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్క్‌లో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడులు తెరుచుకుంటున్న వేళ జీతాలు రాక కార్మిక కుటుంబాలు అప్పులపాలవుతున్నాయన్నారు. 8,500 అల్పజీతంతోనే ఒక్కో లైన్‌మెన్ ఐదారు గ్రామాల్లో సొంత పెట్రోల్ ఖర్చులతో తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పెట్రోల్ అలవెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, సేఫ్టీ కిట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్మిక నాయకులు నర్సింలు, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి వాయిదా పడిన టెండర్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05:** శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి విక్రయించే కాంట్రాక్టు టెండర్ మూడోసారి వాయిదా పడింది.దేవస్థానం నిర్వహణ కమిటీ బహిరంగ వేలం నిర్వహించింది.వేలంలో గూడూరు గ్రామానికి చెందిన బోయిని మహేశ్ యాదవ్ పాల్గొని రూ.11,00,000/- పాట పాడారు.అయితే కమిటీ నిర్ణయించిన రిజర్వ్ ధరకు ఈ పాట సరిపోకపోవడంతో వేలాన్ని నిలిపివేశారు.ఇది వరుసగా మూడోసారి టెండర్ వాయిదా పడటం గమనార్హం.తగిన పాట రాకపోవడంతో దేవస్థానం యాజమాన్యం తదుపరి వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపింది.పూజా సామాగ్రి కాంట్రాక్టు కోసం భక్తులు ఎదురుచూస్తున్న తరుణంలో టెండర్ వాయిదా పడటంతో భక్తుల నుంచి నిరాశ వ్యక్తమవుతోంది.

## శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇసుగారి అరుణ్ నియామకం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ కమిటీకి కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ఇసుగారి అరుణ్ ఎంపికయ్యారు. తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా వడ్ల శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ గా శ్రీధర్,నవీన్ కుమార్. సెక్రటరీగా రమేష్ నియమితులయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ,,తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన టీపీసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్ కు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు.ఈ నియామకంతో మండలంలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

## నేడు నాటిన మొక్కే.. రేపటి తరాలకు జీవనాధారం

**మున్సిపల్ కమిషనర్ కె. రమేష్**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రమేష్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభావతితో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ, ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్న చిన్న చర్యలే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ మేనేజర్, సీనియర్ అకౌంటెంట్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయస్థాన ప్రాంగణంలో హరిత చైతన్యం..

**కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి హేమలత**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** చట్టాల పరిరక్షణతో పాటు చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ హేమలత ఉద్ఘాటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ముప్పు నుంచి మానవాళిని రక్షించుకోవడానికి వృక్ష సంపదను పెంచడం నేటి తక్షణ కర్తవ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితేనే సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం సస్యశ్యామలమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఏఎస్ఐ ముజీబ్, ఎఫ్ఆర్ఓ దివ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాం సింగ్, సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, కోర్టు సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది స్వరూప రాణి, రవి నాయక్, కోర్టు మరియు లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసమే రాజీనామా చేశా పిఏసిఎస్ చైర్మన్

- నర్సారెడ్డి రైతులను పట్టించుకోకుండా రైతులపై వివక్ష చూపిస్తున్నాడని ఫైర్ అయినా బాలకృష్ణారెడ్డి
- = రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి
- దండుపల్లి నుంచి జాతీయ రహదారి దగ్గర వరకు వడ్లు కుప్పలు తిప్పలుగా పడి ఉన్నాయి
- రైతులపై వివక్ష చూపకుండా వెంటనే వడ్ల కొనుగోలు చేయాలని మెట్టు బాలకృష్ణారెడ్డి డిమాండ్





**మనోహరాబాద్, జూన్ 05 ( ప్రజా జ్యోతి )** రైతుల మేలుకోసమే రాజీనామా చేశానని ఉమ్మడి తూప్రాన్ మండల్ పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి తెలిపారు. శు క్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వడ్ల కొనుగోలులో జాప్యం చేస్తుందనే రైతులకు మేలు చేయకుండా రుణమాఫీ సరిగ్గా చేయకుండా ఆరు గారంటీలు అమలు చేయకుండా మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోతుందని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డి రైతులను పట్టించుకోకుండా తన సొంత స్వలాభం కోసం పనిచేస్తున్నాడే తప్పు ఎవరిని పట్టించుకోవడంలేదని నర్సారెడ్డి పై మెట్టు బాలకృష్ణారెడ్డి ఫైర్కాంగ్రెస్ పార్టీలో చైర్మన్గా కొనసాగుతూ రైతులకు మేలు చేసే విధంగా ఉండాలన్న ఉద్దేశం ఉండి కొద్ది కాలంగా కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ గా పని చేశానని రైతులకు మేలు జరగనప్పుడు అధికారులు సమన్వయానికి ఫోన్ చేసినా స్పందించకపోవడం నర్సారెడ్డికి ఫోన్ చేసినా తనదైన శైలిలో స్పందించకపోవడం ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి చైర్మన్ పదవికి రాజీనామా చేశానని మెట్టు బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి రైతుల పట్ల సానుభూతితో దండుపల్లి వద్ద రోడ్డుపై ఉన్న వడ్లను వెంటనే గోడౌన్లకు తరలించాలని వర్షం వస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉందని పదేపదే చెబుతున్న అధికారులు రైతులను చిన్నచూపు చూస్తున్నారని ఆయన అధికారులపై మండిపడ్డారు. తూప్రాన్ ఐ జి ఎస్ గోదాంలో లారీలలో నిల్వ ఉన్న వడ్లను వెంటనే కాల్ చేయించి మిగతా రైతులను తీసుకెళ్లాల్సిందిగా ఆయన పలుమార్లు అధికారులు కోరిన చౌటోలు ముందు శంఖం ఊదినట్లుగానే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వడ్లు కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న రైతుల ఖాతాలో డబ్బులు వేయకపోవడం రైతులు అవస్థలు పడుతున్నారని వర్షాలు పడితే దుక్కి దున్ని పంటలు వేసే రోజులు దగ్గర ఉన్న ఇప్పటివరకు రైతుల ఖాతాలో డబ్బులు వేయకపోవడం విడ్డూరమన్నారు. వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు వేసేలా చూడాలి ప్రభుత్వం అని లేకపోతే రైతు నష్టపోతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.